ఆలయ వార్షికోత్సవం

హుజూరాబాద్‌టౌన్, మార్చి 19: పట్టణంలోని శ్రీషిర్డీ సాయిబాబా ఆలయ 17వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా నిర్మించిన వంటశాల భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీషిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : HUZURABAD
O.S.No. 05 of 2023
Between:-
Varikela Shyam Rao ...Plaintiff
AND
Sangekari Rajeshwar Rao ...Defendant
To,
Sangekari Rajeshwar Rao, S/o. Sammaiah, Age 49 yrs, Occ: Private Work, R/o. H.No. 2-1-4/A, Behind Annapurna theatre, Jammikunta Town and Mandal of Karimnagar District is the defendant.
Please take notice that, the above named plaintiff filed suit for Recovery of money against you the defendant and the case is posted on 16-04-2024 for your appearance and written statement if any. Therefore you are required to appear before the Hon'ble Junior Civil Judge Court at Huzurabad by person or by pleader on 16-04-2024 by 10:30 a.m., otherwise the matter will be heard and decided in your absence according to law.
// By Order of the Court //
Sd/- **P. SRIDHAR BABU,** Advocate
Huzurabad, Cell: 9849210728

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : HUZURABAD
E.P.No. 09 of 2022
Between:-
Ravikanti Rajendra Kumar S/o. Ramanaiah, age 55 years, Occ: Govt. Teacher, R/o. Jammikunta town and mandal of Karimnagar district. ...Petitioner/Dhr
AND
Sringarapu Saral Kumar S/o. Agaiah, Aged about 55 years, Occ: Business, R/o. Peddampally village of Jammikunta Mandal, presently at #2-5-55, A.P.H.B. Colony, Jammikunta town and mandal of Karimnagar District.
To ...Respondent/Jdr
Sringarapu Saral Kumar S/o. Agaiah, Aged about 55 years, Occ: Business, R/o. Peddampally village of Jammikunta Mandal, presently at #2-5-55, A.P.H.B. Colony, Jammikunta town and mandal of Karimnagar District.
Please take notice that, the above named petitioner/Dhr filed the above E.P. for attachment of property against you the respondent/Jdr and the case is posted on 26-04-2024 for your appearance, if you have any objections in this regard you may appear before the Hon'ble Senior Civil Judge Court at Huzurabad by person or by pleader on 26-04-2024 by 10:30 a.m., otherwise the matter will be proceeded according to law. Date: 20-03-2024
// By Order of the Court //
Sd/- **P. SRIDHAR BABU,** Advocate
Huzurabad, Cell: 9849210728

పోషకాహార లోపం లేని సమాజాన్ని నిర్మించాలి

హుజూరాబాద్‌టౌన్: పదో తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

- అధిక పోషక విలువలున్న మిల్లెట్స్‌పై అవగాహన కల్పించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి
- జమ్మికుంట కేవీకేలో 'పోషణ్ పక్వాడా'

జమ్మికుంట, మార్చి 19: పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణులు, పాలిచ్చే తల్లులు, చిన్న పిల్లలు, కౌమార దశలో ఉన్న బాలికల సంపూర్ణ ఆరోగ్యం కోసం 'పోషణ్ పక్వాడా'ను సద్వినియోగం చేసుకోవాలని, పోషకాహార లోపం లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుకావాలని కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. అధిక పోషక విలువలున్న మిల్లెట్స్‌పై మహిళలకు అవగాహన కల్పించాలని, వాటిని ఆహారంగా తీసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. హుజూరాబాద్ డివిజన్ సీడీపీవో తిరుమల ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో 'పోషణ్ పక్వాడా' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డీడబ్ల్యూవో సరస్వతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన పిల్లలకు పోటీ వేడుకలు, మిల్లెట్స్‌ను ప్రోత్సహించడం, తదితర అంశాలపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రక్తహీనత, ఐరన్, విటమిన్-సీ లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలను పరిపూర్ణ ఆరోగ్యవంతులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. పోషణ్ పక్వాడా కార్యక్రమాలు మహిళల సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతాయని, రోగరహిత సమాజం దిశగా బాటలు పడుతాయని అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డీడబ్ల్యూవో సరస్వతి పేర్కొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. బాలింతలు, చిన్నారులకు పోషకాహారంతో తయారు చేసిన పదార్థాలను అందించారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కాగా, తొలిసారి జమ్మికుంటకు వచ్చిన కలెక్టర్‌ను ఐసీడీఎస్, కేవీకే శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో సన్మానించారు. తర్వాత ఆమె కేవీకేలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను, అందిస్తున్న సేవలను పరిశీలించారు. కార్యక్రమంల పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగార్జున, ఆర్డీవో రమేశ్‌బాబు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు, మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్, ఎంపీడీవో భీమేశ్, ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాస్, కేవీకే శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్‌రావు, ప్రశాంతి, వేణుగోపాల్, విజయ్, మెడికల్ ఆఫీసర్స్ చందన, వరుణ, సంధ్యారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, శిరీష, శశి, శ్యామల, పద్మ, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ

హుజూరాబాద్ టౌన్, మార్చి19: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. ఎందరు హాజరయ్యారు, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎండకాలం దృష్ట్యా పరీక్ష రాసిన తర్వాత విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అధికారులకు సూచించారు. అలాగే సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. పరీక్ష జరిగే సమయంలో అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆమె వెంట హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు, తహసీల్దార్ కే విజయ్ కుమార్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ శోభారాణి, డీవో సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో ప్రసవాలు పెంచాలి

వీణవంక, మార్చి 19: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలను పెంచాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్య సిబ్బందికి సూచించారు. చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి మంగళవారం జరిగే ఆరోగ్య మహిళా కార్యక్రమంలో ఓపీ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళా కార్యక్రమంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి, మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయడాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఓపీ కోసం వచ్చే మహిళలకు యోగా విధిగా నేర్పాలన్నారు. అనంతరం ఆయుష్షు, జనరల్ ఓపీ విభాగాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.చందు, చల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి కీర్తన, ఆయుష్షు విభాగం వైద్యుడు వెంకటేశ్వర్లు, పల్లె దవాఖాన వైద్యాధికారులు, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులున్నారు.

మేము సైతం ఆర్ఎస్‌పీ బాటలో..

బీఎస్పీ నాయకులు రవీందర్, సంజయ్‌కుమార్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అధినేత కేసీఆర్

హుజూరాబాద్ టౌన్/ శంకరపట్నం/తెలంగాణచౌక్, మార్చి19: బహుజన సమాజ్ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం ఎర్రవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సమక్షంలో పార్టీలో చేరగా, ఆయన వెంటే జిల్లాకు చెందిన బీఎస్పీ నాయకులు పలువురు గులాబీ కండువా కప్పుకొన్నారు. ఇందులో హుజూరాబాద్ పట్టణానికి చెందిన బీఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు మేకల రవీందర్, చెల్పూర్‌కు చెందిన మహిళా విభాగం మాజీ రాష్ట్ర కన్వీనర్ ఆకిన శిరీష, శంకరపట్నం మండలానికి చెందిన బీఎస్పీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జక్కని సంజయ్‌కుమార్ ఉన్నారు. మంగళవారం వారు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడుతూ, కేసీఆర్, ప్రవీణ్‌కుమార్ రాజకీయపరంగా ఏకతాటిపైకి రావడం శుభ పరిణామమని, ఇకనుంచి తాము బీఆర్ఎస్ నాయకులుగా ప్రజా సమస్యలపై ఎలుగెత్తుతామని పేర్కొన్నారు.

రియల్.. ఢమాల్..

మహాత్మానగర్‌లోని ఓ వెంచర్

- మొన్నటి దాకా జిల్లాలోనే తిమ్మాపూర్ భూములకు భారీ డిమాండ్
- హాట్ కేకుల్లా అమ్ముడుపోయిన వెంచర్లు
- కొత్త ప్రభుత్వం రాకతో మారిన పరిస్థితులు

తిమ్మాపూర్, మార్చి19: జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో ఉన్న తిమ్మాపూర్ మండలంలో రియల్ జోరు ఇన్నేళ్లు కనిపించేది. కానీ, ఇటీవల కాలంలో పరిస్థితి పూర్తిగా మారింది. భూములు కొనేవారు తక్కువకావడం, లాభాలు ఆశించి వెలసిన వెంచర్లకు సరైన ధర లభించక పోవడంతో స్థిరాస్తి వ్యాపారం మందగించింది.

పదేళ్లలో ఎంతో డెవలప్‌మెంట్..

తిమ్మాపూర్ మండలం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి చెందింది. పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడంతో పట్టణాలతో సమానంగా రూపాంతరం చెందాయి. దీంతో గ్రామాల చుట్టుపక్కల వెంచర్లు వెలిసి హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి.

రియల్టర్ల విలవిల..

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా, ఇప్పటికే వెలసిన వెంచర్లలో ప్లాట్లు అమ్ముడుపోక రియల్టర్లు విలవిల్లాడుతున్నారు. తిమ్మాపూర్ మండలంలో అలుగునూర్, మహాత్మానగర్, తిమ్మాపూర్, రామకృష్ణకాలనీ, నుస్తులాపూర్ గ్రామాల్లో జోరుగా రియల్ వ్యాపారం నడువగా, ఇటీవల కాలంలో రేణికుంటలో సైతం రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలుస్తున్నాయి. కానీ, కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం వచ్చాక ప్లాట్ల రేటు పెరుగకపోవడం, గతంలో కొన్న వారికి సరైన రేటు రాకపోవడంతో బిజినెస్ డల్ అయిపోయింది. తిమ్మాపూర్ మండలంలో ఎక్కడ వెంచర్ చేసినా కనీసం ప్లాటుకు రూ.10 లక్షలు వచ్చేది. కానీ, నేడు ప్లాట్లు చేసిన రియల్టర్లకు తగిన లాభాలు రాకపోతుండడంతో నూతన వెంచర్లు తగ్గుతున్నాయి.

కొనేవారు కరువు..

వెంచర్లు అక్కడక్కడ వెలుస్తున్నప్పటికీ కొనేవారు లేక పెట్టుబడి పెట్టిన రియల్టర్లు ఆందోళన చెందుతున్నారు. కొందరు పెట్టిన పెట్టుబడి వచ్చినా సరిపోద్ది అనే ఉద్దేశంతో ఉండగా, మరికొందరు సరైన లాభం రాక అలాగే ఉంచుకుంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వం మరోసారి కొనసాగితే భూముల రేట్లు మరింత పెరిగేవని పలువురు రియల్టర్లు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

క్రీడాకారులకు అభినందన

జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

కొత్తపల్లి, మార్చి 19: పశ్చిమబెంగాల్ రాష్ట్రం హుబ్లీలో ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి యోగా స్పోర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే కరీంనగర్ ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు యోగా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు చరణ్ తేజ, ఎం శకుంతల, శ్రీనిధి, ఆమని, శ్రీనివాస్, హసీనా బేగం, వెంకటేశంను రాష్ట్ర యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాల మనోహర్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, యోగా శిక్షకులు ఉప్పాల శ్రీనివాస్, విజయ్‌కుమార్, మనోజ్, కిష్టయ్య, రామకృష్ణ, మల్లేశ్వరి అభినందించారు.

రేపు సన్నాహక సమావేశం

తెలంగాణచౌక్, మార్చి 19: ఏప్రిల్‌లో జరిగే మహనీయుల జయంత్యుత్సవాలను విజయవంతం చేయడానికి ఈనెల 22న నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్‌కుమార్ తెలిపారు. నగరంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పంటల పరిశీలన

చిగురుమామిడి, మార్చి 19: లంబాడిపల్లె గ్రామంలో ఎండిన వరి పంటలను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం పరిశీలించారు. సాగు నీరు అందక పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేలు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత శాఖ అధికారులతో ఎండిన పంటలను సర్వే చేయించి, రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు కాటం మల్లారెడ్డి, సందబోయిన ఎల్లయ్య, కాటం రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహంకాళి కొమురయ్య, నాగేల్లి రాజిరెడ్డి, బుర్ర తిరుపతి, చందమైన ఎల్లయ్య తదితరులున్నారు.

పంటను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు.
NTK-317415

NAME CHANGE

★Chinthakidi Srinivas, S/o. Shankaraiah H.No. 3-5-38, Shanthinagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. T.S. my Name was changed as CHINTHAKINDI SRINIVAS.
NTK-317499

CHANGE OF NAME

★I, SAMBHODHAN HANUMANTRAJ RAJAIAH, S/o. Rajaiah Bondaiah, R/o. 9-4-275/4/B/A/1, Srinagar Cly., Karimnagar, TS. Hence forth shall be known as SAMBHODHAN HANUMANTRAJ, S/o. Sambhodhan Rajaiah.
NT-328426

★I, SABERA, D/o. Shaik Hussain, R/o. 2-212, Anantharam , Jagityal, TS. Changed My Name as SYED SABERA BEGAM, W/o. Syed Alim Pasha.
NT-328426

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

PUBLIC NOTICE
Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Pendem Soujanya, W/o. Avinash, (D/o. Bura Ramesh), Age: 32 years, Occ: House hold, r/o: H.No. 1-25, Kothapally H/o: Dharmaram (P.B) mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard
SCHEDULE OF THE PROPERTY
In Kothapally village, Dharmaram (P.B) revenue village, Jammikunta Municipality limits, the survey number 443/E/1/1/1/1, a vacant place total to an extent of 140.36 Square yards, its equivalent to an extent of 117.34 Square meters, within the boundaries bounded on:
North: Vacant place of Vendor
South: Vacant place of other
East: Road
West: Vacant place of Ram Narsaiah & others
Is situated Kothapally H/o: Dharmaram (P.B) village Jammikunta Municipality limits & mandal of Karimnagar dist.
Date: 19-03-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

PUBLIC NOTICE
Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to 1) Maramulla Thirupathi, S/o. Late Rajellaiah, Age: 48 years, Occ: Business, 2) Maramulla Srinivas, S/o. Late Rajellaiah, Age: 47 years, Occ: Business, Both are R/o: H.No. 6-3-54/1, Ganesh Nagar, Jammikunta village and mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard
SCHEDULE OF THE PROPERTY
In Jammikunta village in survey number 646, a RCC slab house bearing number 6-3-54/1, total place to an extent of 241.66 Square yards its equivalent to an extent of 202.03 Square meters, in which a constructed RCC slab house was to an extent of 600.00 Square feets, and open place to an extent of 175.00 Square yards, within the boundaries bounded on:
North: Municipality Road
South: Open place of Vijayagiri Ramulu
East: Municipality Road
West: Open place of Tummeti Sammireddy
Is situated Jammikunta village and mandal of Karimnagar dist.
Date: 19-03-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

PUBLIC NOTICE
Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Thatikonda Sravani, W/o. Murali, Age: 30 years, Occ: House hold, R/o: H.No. 2-218, Pothireddypeta village Huzurabad mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard
SCHEDULE OF THE PROPERTY
Huzurabad Municipality limits, in survey number 2364/G, a vacant house plot to an extent of 90.70 Square yards its equivalent to an extent of 75.82 Square meters, within the boundaries
North: Plot of Ravula Ramesh
South: Plot of Borugala Rajendar
East: 18' Road
West: Land of Nalla Munindhar
Is situated Jammikunta village and mandal of Karimnagar dist.
Date: 19-03-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

ప్రతిభా పురస్కారాలకు జిల్లా వాసుల ఎంపిక

గండ్రలక్ష్మణ రావు

శ్రీనివాస్

కమాన్‌చౌరస్తా, మార్చి 19: జిల్లా కేంద్రానికి చెందిన సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు (అవధానం), అన్నవరం శ్రీనివాస్ (చిత్రకళ) తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య తంగెడ కిషన్‌రావు ఫోన్ ద్వారా సమాచారం అందించగా రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరిద్దరూ ఈ నెల 28న హైదరాబాద్‌లో పురస్కారాన్ని అందుకోనున్నారు. కాగా, వారికి ఉమ్మడి జిల్లాకు చెందిన కవులు, రచయితలు, సాహిత్య, కళాభిమానులు అభినందనలు తెలిపారు.

నూతన కమిటీ ఏర్పాటు

తెలంగాణచౌక్, మార్చి 19: నగరంలోని ప్రెస్ భవనంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామారాజు, ఉపాధ్యక్షులుగా జీఎస్ ఆనంద్, సమ్మయ్య, సతీశ్, లింగమూర్తి, కలర్ సత్తన్న, రవీందర్, దీపక్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా ఓంప్రకాశ్, సంయుక్త కార్యదర్శులుగా వెంకన్న, శ్రీధర్, కోశాధికారిగా రమేశ్, మీడియా కన్వీనర్లుగా బిజిగిరి నవీన్, రాజుతోపాటు పది మందిని సభ్యులుగా నియమించారు. అనంతరం ఉద్యమకారుడు గొడిశాల సతీశ్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకులు తిరుమలరెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగించాలి

తెలంగాణచౌక్, మార్చి 19: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి పిలుపు నిచ్చారు. మల్లు స్వరాజ్యం వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం బాలవికాస కేంద్రంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఐద్వా కార్యాలయంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు అన్నపూర్ణ, లక్ష్మి, యమున, శారద, రమ, స్వప్న పాల్గొన్నారు.

సీవోఈలో ప్రవేశానికి దరఖాస్తులు

తిమ్మాపూర్, మార్చి19: మండలంలోని అలుగునూర్‌లో గల సీవోఈ (సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం) పాఠశాలలో 9వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దేవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 7337349518 (ప్రిన్సిపాల్) నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

వాహనాల తనిఖీలు

రాంనగర్, మార్చి 19: సీపీ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు కరీంనగర్ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ పరిధిలోని బస్టాండ్ ఏరియా, కమాన్ చౌరస్తా, మంచిర్యాలచౌరస్తా, గీతాభవన్‌చౌరస్తాతో పాటు పలు ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వాహన తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

పౌష్టికాహారంతో అనేక ప్రయోజనాలు

చిగురుమామిడి, మార్చి 19: ప్రభుత్వం ఐసీడీఎస్ ద్వారా అందించే పౌష్టికాహారంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని సీడీపీవో సబితాకుమారి తెలిపారు. ముల్కనూర్, ఇందుర్తి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజశ్రీ, ఇందిర, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

గంగాధర, మార్చి 19: గంగాధర పీహెచ్‌సీలో పోషకాహారం, సిరిధాన్యాలపై గర్భిణులకు అవగాహన కల్పించారు. సీడీపీవో కస్తూరి, వైద్యాధికారులు శ్వేత, మహేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

రాంనగర్ మార్చి 19: కమిషనరేట్ పరిధిలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని సీపీ అభిషేక్ మొహంతి పోలీసు అధికారులను ఆదేశించారు. కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఆయన కమిషనరేట్ పరిధిలోని అన్ని విభాగాల పోలీసు అధికారులు, ఎస్‌హెచ్‌వోలతో లోక్‌సభ ఎన్నికల నిర్వహణతో పాటు నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, అధికారులందరికీ పలు సూచనలు చేశారు. సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. అంతర్ జిల్లా చెక్‌పోస్టుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద వాహన తనిఖీలు క్షుణ్ణంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే సంఘ విద్రోహ వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని, త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీలు నరేందర్, వెంకటరమణ, శ్రీనివాస్, శ్రీనివాస్ (ఎస్‌బీ), మాధవి, విజయ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

వంటపాత్రల బహూకరణ

కమాన్‌చౌరస్తా, మార్చి 19: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామి వారి ఆరగింపు ప్రసాదం తయారీకి వినియోగించే వంటపాత్రలను కరీంనగర్‌కు చెందిన కసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు బహూకరించారు. రూ.2 లక్షల విలువైన పాత్రలను మంగళవారం ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, డీఈవో దోర్బల భాస్కర్‌శర్మకు అందించారు.

నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలి

కలెక్టరేట్, మార్చి 19: జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులు నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. జిల్లాలోని వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో పలు పథకాల కింద ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఆమె సమీక్షించ